# హరిత తెలంగాణే లక్ష్యంగా అడుగులు

- సీఎం కేసీఆర్ మానస పుత్రిక హరితహారం
- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిపై ఐటీ దాడులు కుట్రపూరిత చర్య
- ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్
- ఘనంగా హరితోత్సవం


భువనగిరి కలెక్టరేట్ : ముత్తిరెడ్డిగూడెంలో నిర్వహించిన హరితోత్సవంలో మాట్లాడుతున్న ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, చిత్రంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరి కలెక్టరేట్, జూన్ 19 : హరిత తెలంగాణే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని ముత్తిరెడ్డిగూడెంలో నిర్వహించిన హరితోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డితో కలిసి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణకు హరితహారం కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని లక్ష్యాలను అధిగమిస్తూ మొక్కల పెంపకాన్ని చేపడుతున్నామన్నారు. జిల్లాలో నాటిన మొక్కలు ఏపుగా పెరిగి అడవులను తలపిస్తున్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మానస పుత్రిక హరితహారం కార్యక్రమమన్నారు. నిరంతరం ప్రజాసమస్యల పరిష్కారం కోసం పాటుపడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిపై కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరించి ఐటీ దాడులను చేయించిందని, మచ్చలేని మనిషిగా ఆయన ప్రజల ముందుకువచ్చారని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్‌గౌడ్, రైతు బంధు సమితి జిల్లా చైర్మన్ కొలుపుల అమరేందర్, ఎంపీపీ నరాల నిర్మలావెంకటస్వామి, జడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగాం పాండు, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ కంచి మల్లయ్య, జడ్పీ సీఈఓ సీహెచ్ కృష్ణారెడ్డి, సర్పంచ్ మాకోలు సత్తయ్య, ఎంపీటీసీ రాంపల్లి కృష్ణాగౌడ్, ఎంపీడీఓ గుత్త నరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ బల్గూరి మధుసూదన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


భూదాన్ పోచంపల్లి : ముక్తాపూర్‌లో మొక్కలు నాటుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి


## స్వరాష్ట్రంలో వెల్లివిరిసిన పచ్చదనం

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

స్వరాష్ట్రంలో పచ్చదనం వెల్లివిరుస్తున్నదని, గతానికి భిన్నంగా రాష్ట్రంలో అడవుల శాతం పెరిగిందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యసాధకుడు అని, మొక్కలు నాటడంపై పలువురు విమర్శలు చేసిన పట్టించుకోకుండా హరితహారం కార్యక్రమం చేపట్టారని తెలిపారు. నాడు నాటిన మొక్కలే నేడు మహా వృక్షాలుగా మారాయని, ఆహ్లాదకర వాతావరణాన్ని పంచుతున్నాయన్నారు. ప్రజలు మొక్కలు నాటడం తమ బాధ్యతగా భావించాలని సూచించారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి : కలెక్టర్ పమేలా సత్పతి

భువనగిరి కలెక్టరేట్, జూన్ 19 : పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన హరితోత్సవంలో ఆమె పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన పూల మొక్కల షేడ్ నెట్‌ను, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ నిర్మించిన వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు దీపక్ తివారీ, శ్రీనివాస్‌రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.


భువనగిరి అర్బన్ : పట్టణ పరిధిలోని స్మృతివనంలో మొక్కనాటి నీళ్లు పోస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు


భూదాన్ పోచంపల్లి : జలాల్పూర్‌లో హరితోత్సవంలో పాల్గొన్న ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి


వలిగొండ : పహిల్వాన్‌పూర్‌లో హరితోత్సవంలో మొక్కలు నాటుతున్న ఎంపీడీఓ గీతారెడ్డి, సర్పంచ్ తుమ్మల వెంకట్‌రెడ్డి


బీబీనగర్‌లో మొక్కలు నాటిన సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి, సీఐ సత్యనారాయణ, ఎస్ఐ యుగేందర్


వలిగొండలో అభివృద్ధి పనులపై చర్చిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

## వలిగొండను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

వలిగొండ, జూన్19: వలిగొండకు ప్రత్యేక నిధులు కేటాయించి ఆదర్శ మండల కేంద్రంగా తీర్చిదిద్దుతానని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసంపూర్తిగా నిలిచిపోయిన పనులను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. తాగునీటి సమస్య పరిష్కారం కోసం త్వరలో మూడు బోరు బావులను ఏర్పాటు చేయిస్తానని, రోడ్డు విస్తరణలో ఉపాధి కోల్పోతున్న చిరు వ్యాపారులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సుర్కంటి వెంకట్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల కన్వీనర్ పనుమటి మమతానరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ పల్సం రమేశ్, పట్టణాధ్యక్షుడు ఎమ్మె లింగస్వామి, నాయకులు ఉన్నారు.

## భూదాన్‌పోచంపల్లిలో పర్యటన

భూదాన్ పోచంపల్లి : పట్టణంలోని ప్రకాశ్‌నగర్, మార్కండేయ నగర్‌లోని పలు వీధుల్లో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సోమవారం పర్యటించారు. ఇంటింటికీ తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి, కౌన్సిలర్లు భోగ భానుమతి విష్ణు, గుండు మధు, కర్నాటి రవీందర్, సామల మల్లారెడ్డి, దేవరాయకుమార్, కుడికాలు అఖిలాబలరాం, జల్ది నరసింహ, బీఆర్ఎస్ పట్టణాధ్యక్ష, కార్యదర్శులు సీత వెంకటేశం, గునిగంటి మల్లేశ్, సీత శ్రవణ్, నాయకులు పాల్గొన్నారు.

## నవభారత్ యువజన సంఘం సేవలు స్ఫూర్తిదాయకం

- కలెక్టర్ పమేలా సత్పతి

భువనగిరి కలెక్టరేట్, జూన్ 19 : నవభారత్ యువజన సంఘం చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని కలెక్టర్ పమేలా సత్పతి కొనియాడారు. సోమవారం కలెక్టరేట్‌లో నవభారత్ యూత్ అసోసియేషన్ రూపొందించిన యువర్స్ ట్రూలీ యాదాద్రి బ్లడ్ డోనర్స్ నెట్‌వర్క్ వెబ్ సైట్‌ను ఆమె ప్రారంభించారు. రక్తదానం చేయాలనుకునే వారు, రక్తం అవసరం ఉన్న వారికి వెబ్‌సైట్ మంచి ప్లాట్ ఫామ్‌గా ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, నవభారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సరగడ కరుణ్, సభ్యులు పాల్గొన్నారు.


లబ్ధిదారు కుటుంబసభ్యులకు చెక్కు అందిస్తున్న బాలచందర్

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

బీబీనగర్, జూన్ 19 : మండలంలోని రామునిగుండ్లతండాకు చెందిన భుక్యా శిరీషకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.32వేలు చెక్కును ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు గోరుకంటి బాలచందర్ సోమవారం లబ్ధిదారు కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ భానోతు శాంతీఉమ్లానాయక్, నాయకులు భానోతు లింగ్యానాయక్, పాచ్చ, గోపి, రవి, మల్లేశ్ పాల్గొన్నారు.


గర్భిణులకు పోషకాహార కిట్లను పంపిణీ చేస్తున్న యాదగిరి

## గర్భిణులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

భూదాన్‌పోచంపల్లి, జూన్ 19 : పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 43 మంది గర్భిణులకు సోమవారం న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి యాదగిరి, వైద్యురాలు శ్రీవాణి, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి


అర్జీలను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

భువనగిరి కలెక్టరేట్, జూన్ 19 : ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఫిర్యాదులను స్వీకరించామని తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

భువనగిరి అర్బన్, జూన్ 19 : పట్టణంలోని పోస్టాఫీస్‌లో ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పోస్టాఫీస్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ భూమయ్య అన్నారు. సోమవారం పోస్టాఫీస్‌లో ఆధార్ సేవలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో తపాల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం

భువనగిరి అర్బన్, జూన్ 19 : పట్టణంలోని 17వ వార్డు శ్రీరామ్‌నగర్‌కు చెందిన అందె రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందగా.. కౌన్సిలర్ చెన్న స్వాతీమహేశ్ అందజేసిన రూ.5వేలను వార్డు అధ్యక్షుడు గాదె శ్రీనివాస్ మృతురాలి కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో కిరణ్, సతీశ్, ఆనంద్, రామకృష్ణ, దినేశ్ పాల్గొన్నారు.